# మంచాలెక్కిన మామయ్యలు!

గంధం యాజ్ఞవల్క్యశర్మ

చిన్నచిన్నగా వీచినగాలి చివరకు పెద్ద దుమారంగా మారింది. దుమారం బహుముఖాలుగా విజృంభించి గుంటూరు పట్టణం మొత్తాన్నీ కదిలించి, కలవరపరుస్తోంది! దీనిలో కొందరిముఖాలు ముడిచి కొట్టుకున్నట్టు కనబడుతూంటే, మరికొందరి ముఖపద్మాలు మనోహరంగా వికసించి, గంభీర కాంతులు విరజిమ్ముతున్నాయి! కొందరు దిగుళ్ళతో, గట్టిగా గుటక మింగటంకూడా మానివేసి విచారిస్తుంటే, మరికొందరు ఉజ్జాయింపుగా టపారీలకు, డిస్పెన్సరీలకు పరుగెత్తుతున్నారు. కొందరు కొందర్ని కొరకొర చూస్తూ అతి కోపంతో చూస్తుంటే, మరికొందరు "మీకు కొరకటానికి పళ్ళు లేకపోయినా యెంత?" అన్నట్టు పళ్ళికిలిస్తున్నారు!

ఇంతదుమారం ఎందుకు బయలుదేరిందో అని, పట్టణంలో వున్న ప్రముఖ విలేఖరి ఒకాయన అంచెయ్యా, విచారించి, ఫోటోలతో సహా సేకరిస్తుంటే, పట్టణంలో పనీ పాటా లేని విలాయక కర్రలందరూ, ఈ వివరాలకు మరికొన్ని వింతవార్తల్ని మజాయించి, పట్టణమంతా బహుళప్రచారం సాగిస్తున్నారు; ప్రజల మన్ననలను పొందుతున్నారు.

ఈ దుమారం క్రమక్రమంగా తీవ్రతరమయి, కొన్నికొన్ని రాజకీయ ప్రదేశాలలో ప్రచార సంఘాలకుకూడా భీతిదాయకంగా పరిణమిస్తున్నాయి. మంగళమహల్సు పెద్ద బజారు ప్రముఖస్థానాలలోని ప్రదేశాలలో ఒక్కొక్కటి, రైలు స్టేషను, బస్ స్టాండు సందర్భాలలో రద్దీగా, ప్రచార కార్యాలయాలు పుట్టగొడుగులవలె వెలుస్తోంది. ఈ కార్యాలయాలు గాలిదుమారంలోకి, గాలి తక్కువైతే గాలిని, దుమ్ము తక్కువైతే దుమ్మును సరఫరా చేస్తున్నట్టు కూడా దృఢమైన వార్తలు వ్యాపించాయి.

* * *

దారినిపోయే దానయ్యకు అకస్మాత్తుగా వచ్చింది అనుమానం, "ఎందుకో ఈ గాలిదుమారం లేచింది?" అని చెయ్యున్న ఆగ, ఒకాయనని అడిగేశాడు గడ్డం మాసిన గరయ్యగారిని:

"ఎందుకేమిటి నీ మొహం! మామగార్లు మంచాలెక్కారు, అమాంతం తేలిపోయారు! హాహాకారాలు చేస్తోందిరా, ఈ కొత్తగా కట్టించిన ఇళ్ళేమవ్వాలి? పెట్టించిన ఉత్తరాలన్నీ ఎలా వినాలి?" అంటూ కొరకొర చూసి, గిరగిర తిరుగుతూ చివ్వున దూసుకెళ్ళాడు గరయ్య.

దారినిపోయే దానయ్య, సంగతి సందర్భాలను ఇట్టే అర్థంచేసుకొని, దానికి మార్చి బయలుదేరాడు పట్టణంలోకి, పరిశోధించటం ఉన్నట్లుగా...

బట్టలషాపులో బనియను కొందామన్నట్లు...ఓ సిల్కు షాపులోకి దూరాడు దానయ్య...ప్రొప్రయిటరు తనసీటులో అతి ఆవేశంగా వున్నాడు; గడ్డం బాగా మాసిపోయింది; బట్టలు మురికిపట్టి కంబళ్లుగా తయారయ్యాయి;—నొసట తిలకం ఎక్కడా కనుపడదు... ఏదో దిగులుగా శూన్యంలోకి చూస్తూ వున్నాడు! పలకరిస్తే, పలికే ఓపిక లేదు...

ఈ మన్యం హైకోర్టు కదిలి ప్రొప్రయిటరుగారు పలకరించినా, ఆయన అలా అమాంతం మారిపోయారని గుమాస్తా చెప్పాడు; అదే కారణమట!

దానయ్య దారి చేపోతూ, అక్కడే వచ్చిన వాళ్ళ అన్నయ్య మామగారింట్లో దూరాడు! అన్నయ్య మామగారు అన్నం ముట్టటం లేదట! మరేం ప్రమాదమైన జబ్బు కాదని అత్తగారు చెప్పినా, మామగారి వాలకం చూస్తే, మహాఘోరంగా వుంది!

అసలు ఇల్లంతా మారిపోయింది! మొన్నటి పందొమ్మిది ప్రణాళికకు ముందు చూచినప్పుడు చక్కగా కళకళలాడుతూ వుండేది; ఈనాడు పెద్ద శ్మశానం కళ వుట్టిపడుతోంది! ఇదివరకు బాయ్లర్ పెట్టిన ఇంటిభాగం పశ్చిమంగా వుండేది; కుటుంబాలకు గ్రాయింగ్, రేడియో, ఆఫీసు, వంటగదులు కట్టించి పెట్టవలసి వస్తోంది!!

ఇల్లంతా చూపిస్తూ, "ఆ మూలకి ప్రక్కగా కనపడే, ఆడికెళ్ళి మధ్యభాగమే స్నానాల గది; ఇన్ని కుటుంబాలకు ఎలాగూ 'లెట్రిన్' చాలదు కదా అని, దాన్ని పడగొట్టి అక్కడో రేకుల షెడ్డు వేసి, 25 రూపాయలకు ఓ బ్రహ్మచారికి అద్దెకిచ్చాం" అని అత్తగారు చెప్పింది.

దానయ్య మళ్ళీ ఏదో అనుమానం వచ్చి పళ్ళు నలుస్తూ, "మరి ఆ భాగాల్లో వున్న వాళ్ళంతా సామాన్లు సర్దేస్తున్నారే," అని అడిగాడు. అంతలోనే అత్తయ్య అందుకొని సమాధానం చెప్పింది, నాళ్ళంతా హైకోర్టు వాళ్ళు "అందుకే మామగారు మారాముంటా మానివేసి, మాకు పికంగా బొనపడుతున్నారు," అంది.

అత్తయ్య మాటలు వినకుండా, బయలుదేరాడు దానయ్య, ఇల్లు చేయడం దానికోసం!

పెద్ద కుటుంబాలు వెళ్ళిపోతాయిట! పక్క పక్క ఏదేదో అనిపించింది. దానయ్యకు ఈ పద్యమంది మామయ్యల బాధ తెలుసుకుంటే!

* * *

హోటళ్లు మే నెలలో వెల్లగా మారుతున్నారు ఫర్నిచరు కొని! 1500 రూపాయలు అనవసరంగా పోయాయి, గంగిలో కలుస్తాయి!...అంటూ

## ★ గుంటూరు గోల ★

విశ్రాంతిగా గొణుక్కుంటున్నాడు తనలో తానే.

ఆలోచనా ముద్రనుంచి దానయ్య సర్వరు గావు కేకతో జాగ్రదవస్థలో పడ్డాడు. "ఏమి కావాలి అండీ." అని అడిగాడు సర్వర్. "సాంబార్ !" అన్నాడు దానయ్య.

"సాంబార్ లేదుసార్... హైకోర్టు పోతుంది... మద్రాసీలు పోతున్నారు! కావాలంటే గోంగూర... అంతే! దానయ్య పక్కాయన గంతేసి, చంకలు కొట్టి, సకిలించి "అయితే, కొద్దిగా గోంగూర పట్రా! ఎన్నాళ్ళకు విన్నా మయ్యా...మళ్ళీ మన గోంగూరమాట !" అంటున్నాడు.

మిట్టమధ్యాహ్నం...దానయ్య భోద్దుటి నించి జరిగిందంతా నెమరువేసికొని, అర్థం చేసికొని, జీర్ణం చేసికొంటున్నాడు. అక్కడే వచ్చింది, మళ్ళీ అనుమానం "అంతా విచారించే వాళ్ళేనా?" అని. సమాధానం దొరక్క, దారితీశాడు సాయంత్రంలోకి దానయ్య, మునిసిపాలిటీ వారి సైరన్ వింటూ...

నల్లకోట్లు వేసుకొన్నవారంతా లెదర్ బ్యాగ్‌లు పుచ్చుకొని ఆదరాబాదరా పరిగెత్తుతున్నారు, రైలుస్టేషన్ కేసి; అదేమన్న దానయ్యకు 60 మైళ్ళవేగంలో చెప్పాడు టిక్కట్టు కొనుక్కుంటూ, "అదేనోయ్, వెళుతున్నాం...హైదరాబాదు ఇళ్ళకోసం వెళ్తున్నాం. ఇంకెన్నాళ్లు ఈ గుంటూరులో,...... ఛా! ఛా! horrible! భరించలేక మరోబస్సీలో బైరాయించడానికి బయలుదేరాము," అని నవ్వుతూ వికటాట్టహాసం చేసి విసురుగా వెళ్ళాడు బయలుదేరినబండి ఎక్కడానికి ఒక నల్లకోటు మిత్రుడు.

బాగా సాయంత్రమైపోయింది; మంచి పిల్లగాలులు మజాగా వీస్తున్నాయి...బిలబిలా వస్తున్నారు పలురకాల వారూ బజార్లలోకి. గుంటూరును మూస్తే, సాయంత్రం అదీ 5 గంటల తర్వాతే చూడాలి...పోలీసువారి కేకలు, బడిపిల్లల కేరింతలతో పాటు, విద్యార్థులు విద్యార్థినులు సంసారులు, సంసారిణులు ఉద్యోగులు, నిరుద్యోగులు అంతా గుటలు గుట్టలుగా, జట్టుజట్లుగా, చెట్టాపట్టాలతో కనపడతారు. అందులో ప్రత్యేకం సాయంత్రంపూట కనపడేవారు అంతా గటిగా గడ్డాలు గీయించుకొని ఆనందం తొణికిసలాడిస్తూ కావాలంటే, ఆనందం కొద్ది మొతాదులో కొనుక్కుంటూ తిరిగేవాళే అనాలి.

దానయ్యకు బహుదర్జాగావుంది వీళ్ల వాటం.

హైదరాబాదు వెళ్ళే విద్యార్థులంతా ఒక ఉపసంఘంగా తయారయి,ఆ నగరాన్ని గూర్చి అదేపనిగా చర్చిస్తున్నారు, రైలుకట పక్కగావున్న కాఫీహోటల్లో ఏర్పరచిన అత్యవసర సమావేశంలో!

ఇక విద్యార్థినీ ప్రపంచంలో చాల అలజడి బయలుదేరిందని వార్తలు మిన్నుముట్టుతున్నాయి. హైదరాబాదులో రోడ్డుపక్క రోమియోలు లేరన్నవార్త (పత్రికలో వేసింది) వాళ్లలో చాల ప్రసన్నత నెలకొల్పినట్లు వసంతులన్నమాట వాస్తవమేనని ఎవరో ఎవరిదో చెవ్వు కొరికేస్తున్నాడు!

* * *

గాంధిపార్కులో కొద్దిగా విశ్రాంతి తిసికుందామనే దురాశతో బయలుదేరాడు దానయ్య; కాని అక్కడా దులిపేసింది ఈ దుమారం అతగాణ్ణి.

ఓపక్క "హైకోర్టు పోవడానికి వీలులేదు...మేముపోనివ్వం...పోనీ చివరికి బెంచీ అన్నా ఉండాలి; తప్పదు," అంటూ ఓ ఉపన్యాసకుడు దంచేస్తున్నాడు!

మరోవంక "పోతే పోయింది... పీడా విరగడైపోతుంది; హాయిగా నాలుగు కాలాల పాటు, ధరలుతగ్గిఇండ్ల అద్దెలుతగ్గి, చాకరిజబర్దస్తీసపలి ఇంటా బయటా పచ్చగా, పసందుగా బతికొచ్చు. అంతగా కావాలంటే బెంచీలేగా! రామకృష్ణ ఫర్నిచర్ షాపులో తగ్గింపురేట్లకు 4 డజన్లు కొనుక్కోవచ్చు," అంటూ మరొకాయన మండిపడుతున్నాడు.

"అయినా ఎక్కడికి పోతుందండి హైకోర్టు జగజ్జెట్టీలాంటి వాళ్ళు పట్టుపట్టారు! అంతగా అవసరమైతే, రైళ్ళు బస్సులు ఆపివేయరుటండీ!" అని ఒక వ్యాఖ్యాత వ్యాఖ్యానిస్తున్నాడు.

"అఘోరించండోయ్! హైకోర్టు కనబడకుండా కాలినడకనే కదిలి చక్కాపోతే ఏంచేస్తారు;" అంటున్నాడు మరొకాయన!

దానయ్య దరిదాపుల్లో వున్న సినిమా హాలులోకి జారుకొన్నాడు. వెనకసీటులో వున్న "ఫ్రెంచికట్" ఆయన 'ఇకేంఇంగ్లీషు సినిమాలు! హైకోర్టుతో పాటు అవీపోతాయి!" అని విచారాన్ని అభినయించారు. ఈ మాటలు చెవులో దూరిన ముందుసీటు ఆయన ముప్పిరినతిడుతున్నాడు ఇంగ్లీషు సినిమాలను; "చాలేదయ్యా వెధవ సినిమాలు, పోతేపోయినయ్! ఈనాడు సినిమాలమూలంగా గుంటూరంతా కలుషితమైకంపుగొడుతోంది," అని దానయ్య ప్రక్కసీటులోకూర్చున్న ఆయన ముందరాయన జబ్బ చరిచి బలపరిచాడు.

తెల్లవారు జామున, రాయల్ హోటల్ లో నిద్రిస్తున్న దానయ్యకు ఒక భేషైన కల వచ్చింది.

అంతాగుంపులు గుంపులుగా భగవంతుడి దగ్గరకు రాయబారం వెళ్ళుతున్నారు. వెళ్ళినవారు వెళ్ళినట్లు సాష్టాంగపడి, ఒక్కొక్క స్తోత్ర శ్లోకం చదివి, అడుగుతున్నారు వరాలు; అడిగిందే తడవుగా ప్రసాదిస్తున్నారాయన.

మంత్రిపదవులు, విదేశాలకు ప్యాసుపోర్టులు, విద్యార్థులకు సీట్లు, స్త్రీలకు జార్జెట్టులు!! ఇంకా ఎన్నెన్నో! అడిగేవారికి ఇచ్చేవారు లోకువ! కొందరు హైకోర్టు బెంచిఅంటూ కేకలేస్తున్నారు! అదిమాత్రం లాభంలేదంటున్నాడాయన...పోనీ "వివియోగదార్ల పథకం" క్రిందఅయినా చూడండి అంటున్నారు.అబ్బే!లాభంలేదంటూ ఆయన అదోలా మొఖం పెట్టాడు. చివరకు పోనీ, "ఆలోచిస్తామని అయినా అనండి" అని వత్తిడి తీసుకొచ్చారు. "సరే," అన్నాడాయన. "కాని అప్పటిదాకా, హైద్రాబాదులోనే," అని షరతు పెట్టాడాయన. ఇంతలో సైరన్ గోలతో జాగ్రదవస్థకొచ్చాడు దానయ్య. ★


**19 డి నెం.లో దేవి బహుమతులు రూ 55000.** రిజిస్టరు నెం॥965/54.

అన్నీ కరక్టుకు రూ 40000. మొదటి 3 నెంబరులు కరక్టుకు రూ 15000. బహుమానములు 15 రోజులలోగా పంపించబడును. ఒక ఎంట్రీకి ప్రవేశరుసుము రూ 1; 6 ఎంట్రీలకు రూ 5. పోస్టుచేయుటకు ఆఖరు తేదీ 27-10-56. ఫలితములు తేదీ 10-11-56. 29 నుండి 33 వరకు గల అంకెలను వాడిన అంకెను వాడకుండ మొత్తము చేసినచో 155 రావలెను. కీ-సొల్యూషన్ అణాలు 4. నిబంధనలు (రూల్సు) ఇదివరకు వలెనే. బహుమతులు మారుచుండును. ఎంట్రీలతోపాటు మణియార్డరురశీదు పంపించవలెను. మణియార్డరుఫారములోను, ఎంట్రీలలోను మీ పేరు చిరునామా, అంకెలు ఇంగ్లీషులో వ్రాసి పంపించవలెను.

DEVI Co., 59, A. B. Road, Choolai. MADRAS-7.

16 D నెం. యొక్క ఫలితము | 29 | 30 | 28 | 26 | 27 | అన్నీ కరక్టు రూ 960 లు. ధన్నర్సఅప్‌కు రు. 240/- బహుమతులు పంపబడినవి.